www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 29 నవంబర్ 2023

విజయవాడలో ఈనెల 27, 28న జరిగిన మహాధర్నాలో పాల్గొన్న సిఐటియు తూర్పు గోదావరి జిల్లా సిఐటియు నాయకులు రాజులోవ, అరుణ్, ఎస్ఎస్.మూర్తి, బేబిరాణి తదితరులు

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో సాగిన లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి -అమలాపురం, అమలాపురం రూరల్, ముమ్మిడివరం

సమస్యలు వింటూ, వినతులు స్వీకరిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యాత్ర మంగళవారం సాగింది. అమలాపురం మండలం పేరూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యాత్ర అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో సాగింది. యాత్రలో సమావేశాలు, వివిధ సామాజిక వర్గాలు, యువతతో ముఖాముఖి వంటి వాటికే ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధులను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. తొలుత పేరూరు క్షత్రియ కళ్యాణ మండపం వద్ద జిల్లా ఆక్వా రైతులతో ఆయన సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆక్వా రంగం కుదేలవ్వడానికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఆక్వా రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అమలాపురం క్లాక్ టవర్ సెంటర్‌లో బండారులంక చేనేత కార్మికులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. చేనేత వస్త్రాల అమ్మకాలపై 30శాతం రిబేటు ఇవ్వట్లేదన్నారు. ఆరోగ్యబీమా పథకాలను ఎత్తేశారన్నారు. దీనిపై లోకేష్ స్పందించారు. ఆత్మహత్యలు చేసుకున్న నేతన్నల కుటుంబాలను కనీసం పరామర్శించే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేకపోయిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకొచ్చాక చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని రద్దు చేస్తామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. అలాగే వికలాంగులు పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించారు. అమలాపురం హైస్కూల్ సెంటర్‌లో శెట్టిబలిజ సామాజిక వర్గీయులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని లోకేష్ వారికి తెలిపారు. అమలాపురం భట్నవిల్లిలో పివి.రావు మాలమహానాడు ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. దళితులపై జరుగుతున్న దాడులను, రద్దయిన సంక్షేమ పథకాల వల్ల కలుగుతున్న నష్టాన్ని ఆయనకు వివరించారు. ఎస్‌సి వర్గీకరణకు మద్దతు ఇవ్వరాదని కోరారు. లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దళితులకు దక్కాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి అన్యాయం చేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే రద్దుచేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు.

అభిమానుల మధ్య లోకేష్

యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ తెలిపారు. భట్నవిల్లిలో యువతతో ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత పవర్ ఏంటో మొదటి సారి ఓటర్లుగా జగన్‌కి చూపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రారభిస్తామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాన్నారు. ప్రతి ఏడాదీ పద్ధతి ప్రకారం అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అధికారంలోకి వస్తే కేజీ నుంచి పీజీ వరకూ సిలబస్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. రాష్ట్రాన్ని వైసిపి సర్కారు గంజాయిమయం చేసిందన్నారు. ఏ పంటకీ లేని ధర గంజాయికి ఉందన్నారు. టిడిపి - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి లేకుండా చేస్తాన్నారు. జగన్ పాలన ముగిసే సరికి ఎపి అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరుతుందన్నారు. అమర్ రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. గ్రూప్- 1, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీ లేనేలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిజియథెరపీ పోస్టులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ఎంపిలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని విమర్శించారు. యువత గమనించి టిడిపి, జనసేన కూటమికి పట్టం కట్టాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు హరీష్ మాథూర్, అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు తదితరులు ఉన్నారు.

బస్సులో బామ్మను పలుకరిస్తూ...



పూలేకు నివాళులర్పిస్తూ...

సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కలెక్టర్, ఎంఎల్ఎ, ఎంపీ ఇతర అధికారులు

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రైతుల వ్యవసాయ అవసరాలకు, పరిశ్రమలకు, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం వేపకాయల దిబ్బ వద్ద నిర్మించే 220/33 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డాక్టర్ మాధవీలత, ఎంపీ మార్గనిభరత్, రాజనగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎపి ట్రాన్స్ కో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మండలంలోని పరిశ్రమలు, వ్యవసాయానికి, గృహ అవసరాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా, భవిష్యత్తులో పారిశ్రామిక విద్యుత్ అవసరాలు అధిగమించేందుకు ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ సంస్థ ఈ విద్యుత్ ఉప కేంద్రాన్ని నిర్మిస్తుందన్నారు. 220 కెవి లైనును వేపకాయల దిబ్బలో విద్యుత్ ఉపకేంద్రానికి అనుసంధానిస్తారన్నారు. దీని వల్ల ఇండస్ట్రియల్ ఫీడర్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ లభిస్తుందన్నారు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు విద్యుత్ అందించే సౌకర్యం సులభతరం అవుతుందని తెలిపారు. లోవోల్టేజీ సమస్య తగ్గుతుందన్నారు. ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్‌స్టేషన్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాజానగరం మండలం వేపకాయాలదిబ్బలో రూ.40.5 కోట్లతో ఈ విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్మిస్తున్నారని తెలిపారు. రాజానగరం, కోరుకొండ మండలాల్లో 4 లక్షల మంది వినియోగ దారులకు దీని వల్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్‌భరత్, ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఇఇలు ఎం.రవికుమార్, ఎన్.శ్రీనివాస్‌ప్రభు, డిఇఇ సిహెచ్.సుబ్రహ్మణ్యం, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం

ప్రజాశక్తి- దేవరపల్లి

ఎస్ఇబి డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య ఉత్తర్వుల మేరకు తూర్పుగోదావరి జిల్లా ఎస్ఇబి అధికారి పిట్ట సోమశేఖర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డిఎస్ఎస్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఐదు ద్విచక్రవాహనాలకు మంగళవారం వేలం నిర్వహించారు. రూ.41,500 వేలం ఖారరైంది. వారి నుంచి జిఎస్‌సి రూ.7,470 వసూలు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ డి.సుధ తెలిపారు.

గోపీనాథ్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి-దేవరపల్లి

భారత్ బచావో జాతీయ నాయకులు డాక్టర్ ఎంఎఫ్.గోపీనాథ్ ఇన్నయలపై తెలంగాణ పోలీసులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.మస్తాన్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో బిజెపికి మద్దతుగా ఉన్న పార్టీలకు ఓట్లు వేయొద్దని గోపీనాద్ ప్రచారం చేశారన్నారు. కేంద్రంలో పాసిస్ట్ పాలన కొనసాగుతుందని, మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, కార్మిక చట్టాలు రద్దుచేసి రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువస్తున్నారన్నారు. రాజ్యాంగ హక్కులు కాపాడుకుంటూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని అందుకోసమే భారత బచావో ఏర్పడిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కుట్ర చేసి తప్పుడు కేసులు బనాయించారన్నారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రజాస్వామ్య హక్కుల గురించి రాజ్యాంగం గురించి మాట్లాడడమే నేరమా అనట్టు వ్యవహరించడం తగదన్నారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలుకు చెందిన వెలగల జయచంద్రరెడ్డి ఈనెల 21న డబ్బులు తీసుకొనేందుకు ఎటిఎంకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి ఎటిఎంను మార్చి డబ్బును అపహరించారు. దీనిపై జయచంద్రరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజమహేంద్రవరం ఇన్నీసుపేటకు చెందిన కొప్పిశెట్టి రాజ్‌కుమార్ నిందితునిగా గుర్తించారు. ఈ నెల 26న అతన్ని నిడదవోలు యూనియన్ బ్యాంక్ ఎటిఎం వద్ద పట్టుకున్నారు. కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. మంగళవారం జ్యోతిబా పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి కలెక్టర్ మాధవీలత, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, జెసి తేజ్‌భరత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. మహిళల, దళితుల, అట్టడుగు వర్గాల వారి స్థితి గతులను మార్చాలని భావించిన పూలే దంపతులు ఆదర్శనీయులన్నారు. జ్యోతిరావ్‌పూలే, ఆయన సతీమణి సావిత్రీబాయిపూలే బాలికా విద్యకు నాడే బీజం వేశారన్నారు. ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే ఆలోచనలకు ప్రతిరూపంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు నిదర్శనంగా ఉన్నాయని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనకు జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్ భరత్, బీసీ సంక్షేమ అధికారి పి.రమేష్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

వైసిపి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. వైసిపి రూరల్ మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి తాటికొండ విష్ణుమూర్తి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేషన్ వార్డుల అధ్యక్షులు మిండి నాగేంద్ర, ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి, జెసిఎస్ ఇన్‌చార్జి కొప్పినీడి ప్రసాద్‌బాబు, వైసిపి నాయకులు సత్యప్రియ, పి.రాజేష్, తలారి ప్రసాద్ పాల్గొన్నారు.

కడియం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని, ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు కోరారు. మండలంలోని జేగురుపాడు సర్పంచ్ వై.స్టాలిన్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, నాగిరెడ్డి శివాజీ, సర్కార్ భాషా, మారిశెట్టి నాగన్న పాల్గొన్నారు.

దేవరపల్లి : మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయుడని జనసేన పార్టీ గోపాలపురం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. దేవరపల్లిలో జనసేన స్థూపం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంబాల సత్తిబాబు, జాజిమొగ్గల శ్రీనివాస్, సూరిశెట్టి బాలుఅంజి, షేక్ మీరా, టిడిపి నాయకులు యాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు

8వ రోజుకు ఆశావర్కర్ల సమ్మె

ప్రజాశక్తి -దేవరపల్లి

రమాదేవి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆశాలు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగాకళ్లకు గంతలు కట్టుకొని ఆశాలు నిరసన తెలిపారు. ప్రజాప్రతినిధులకు అధికారులకు రమాదేవి కుటుంబం కనపడటం లేదా అని ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మల్లెపూడి వెంకటలక్ష్మి ప్రశ్నించారు అధికారులు స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు, విధుల్లో ఉండగా అనారోగ్యానికి గురైన శీలబోయిన రమాదేవి కుటుంబ పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం జాలి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.రత్నాజీ, ఆశాల యూనియన్ నాయకులు కె.ప్రసన్న, ఎం.ఇందిర, టి.ఇందిర, సిర్రా ఝాన్సీ, షేక్ హసీనా పాల్గొన్నారు

కళ్లకు గంతలకు కట్టుకుని నిరసన తెలుపుతున్న ఆశాలు

‘క్రియా’లో ధవళేశ్వరం ఎంపియుపి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రరం రూరల్ ధవళేశ్వరంలోని ఎర్రకొండలోని ఎంపియుపి విద్యార్థిలనులు రాష్ట్ర స్థాయి క్రియా పిల్లల పండుగలో ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాకినాడ జెఎన్‌టియుకెలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్రకథ కళారూపాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం ఎన్‌వి.పద్మప్రియ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

‘వికసిత్ భారత్’పై సమీక్షా సమావేశం

ప్రజాశక్తి- కడియం

కేంద్రప్రభుత్వం మంజూరుచేయు వివిధ పథకాలు అమలు తీరుపై కడియం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ కె. రత్నకుమారి ఆధ్వర్యంలో మండలస్థాయి నోడల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్సులకు మంగళవారం సమీక్షసమావేశం జరిగింది. వచ్చే నెల మూడవ 3 వ తేదీనుండి 6 వ తేదివరకు మండలంలో గ్రామాల వారీగా సంచార వాహనం ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగితుందని,పథకాలు అమలు తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. గ్రామ సర్పంచ్ చైర్మన్ గా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రతి గ్రామానికి నోడల్ అధికారిని నియమించడమైనదని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్సులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశం లో డిడిఓ పి. వీణాదేవి, తహసీల్దార్ ఎం. సుజాత, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

సమ్మెటివ్-1 పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి సమ్మెటివ్-1 పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయని అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రశ్న పత్రాల బండిల్స్‌ను పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టోరేజ్ పాయింట్ నుంచి హెచ్ఎంలకు అందిస్తున్నామన్నారు. పరీక్షలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణ విషయంలో సమస్యలు ఎదురైతే వెంటనే తమ కార్యాలయానికి తెలియజేయాలని హెచ్ఎంలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు జయంతిశాస్త్రి, జె.శ్రీనివాసరావు, పబ్బినీడి సత్యప్రసాద్, కుమారి, ఇందిర, కొటేశ్వరి, నాగలక్ష్మి పాల్గొన్నారు.లాలాచెరువు హౌసింగ్ బోర్డులోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను డిఇఒ అబ్రహాంతో కలిసి పరిశీలించారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఇఒ అబ్రహాం

కార్టూ‘నిజం’

అభాగ్యురాలికి స్వర్ణాంధ్ర ఆశ్రయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

భాష తెలీక, అయిన వారు లేక అనాథగా ఉన్న ఒక అభాగ్యురాలికి స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ఆశ్రయం కల్పించింది. ఎనిమిది నెలల చిన్నారితో ఒక మహిళ రాజమహేంద్రవరానికి వచ్చింది. పుష్కరాల రేవులో స్వర్ణాంధ్ర ఉచిత అన్నదాన సేవలో పాల్గొన్న వాలంటీర్లు ఆమెను గుర్తించారు. స్వర్ణాంధ్ర వద్ధాశ్రమానికి చేర్చారు. బెంగాల్ రాష్ట్రానికి చెందిన తుతుల్దాసు ఖరగ్పూర్‌లో నివాసం ఉండేంది. ఆమెకు ఇద్దరు చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఖరగ్పూర్‌లో తుతుల్దాస్ పనిచేసే హొటల్‌లో జొంత్ దాసు తో పరిచయం ఏర్పడి, అది కాస్తా ప్రేమగా మారింది. 2021లో వారు వివాహం చేసుకున్నారు. తదనంతరం బతుకుతెరువు కోసం విజయవాడకు దగ్గరలో ఉన్న కొండపల్లిలో ఫ్యాక్టరీలో రోజు కూలీగా జోంత్ దాసు పనిచేస్తున్నాడు. 8 నెలల మగ పిల్లాడితో కొండపల్లిలో నివాసం ఉంటున్నారు. పెళ్ళికి ముందు సక్రమంగానే ఉన్న భర్త ప్రతిరోజు తాగి రావడం, తుతుల్ దాసును ప్రతి రాత్రి కొట్టడంతో విసిగిపోయి చిన్న పిల్లాడిని తీసుకుని ఆమె రాజమండ్రికి చేరింది. ఆమె దగ్గర ఎలాంటి ఆధారం లేకపోగా బంధువులకు సంబంధించి కూడా ఎలాంటి సమాచారం ఆమె దగ్గర లేదు. తానున్న పరిస్థితి తన తల్లిదండ్రులకు తెలిస్తే ప్రేమ వివాహం చేసుకున్నందుకు వారు బాధపడతారని ఏదోలాగా భర్త దగ్గరికి తిరిగి వెళ్లాలని ఆవేదనను ఆమె వ్యక్తం చేస్తుంది. స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు వారికి ఆశ్రయం ఇచ్చారు. దుస్తులు ఇతర సౌకర్యాలు కల్పించారు.

స్వర్ణాంధ్ర ఆశ్రమంలో బెంగాళీ మహిళతో నిర్వాహకుడు రాంబాబు

నర్సరీల్లో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

కడియం : పూలు, నర్సరీ మొక్కలకు సంబందించిన మేలైన యాజమాన్య పద్ధతుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం కడియం మండలం వేమగిరి ఐసిఎఆర్ పూల పరిశోధన ప్రాంతీయ కేంద్రంలో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ప్రకతివ్యవసాయ సిబ్బంది, ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఫ్లోరి కల్చర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డివిఎస్.రాజు, తూర్పు గోదావరి జిల్లా ఉద్యాన అధికారి బి.సుజాతకుమారి, ఎపిపిఎన్ఎఫ్ పిఎం.తాతారావు హాజరై శిక్షణ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. డాక్టర్ రాంపాల్ ఆర్కిడ్స్ సాగు, యాజమాన్య పద్ధతులు, ఈ ప్రాంతంలో పెరిగే ఆర్కిడ్స రకాలు గురించి వివరించారు. డాక్టర్ శిరీష పూల మొక్కల్లో వచ్చే నులిపురుగులు వాటి నివారణపై శిక్షణ ఇచ్చారు. అనంతరం డాక్టర్ మాధవన్ కనకాంబరం, చామంతి, వివిధ రకాల నర్సరీ మొక్కల్లో వ్యాపించే బ్యాక్టీరియా, ఫంగస్ తెగుళ్ల వివిధ రకాల నిర్మూలన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కడియం ఉద్యాన అధికారి డి.సుధీర్‌కుమార్, ఉద్యాన అధికారులు, జడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొనసారు.

శిక్షణకు హాజరైన అధికారులు

నేరాలు ఘోరాలు

ఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

తమ్ముడి చేతిలో అన్న హత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆస్తి తగాదాల నేపథ్యంలో మంగళవారం తమ్ముడిని గుణపంతో హత్య చేసిన సంఘటన గుడివాడ గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన నల్లంశెట్టి త్రిమూర్తులు, ఉదయ భాస్కర్‌లు అన్నదమ్ములు. వీరి మధ్య ఆస్తి పంపకానికి సంబంధించి 3 నెలలుగా వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంటి వద్ద అన్నదమ్ముల మధ్య వివాదం చెలరేగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో అన్న త్రిమూర్తులు గుణపంతో ఉదయ్ భాస్కర్(55)పై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా ప్రాంతానికి పెద్దాపురం సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరణించిన ఉదయ భాస్కర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.

25 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాల్లోని పలు గ్రామాల్లో ఎస్ఇబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎస్ఇబి సిఐ పి.అశోక్ మాట్లాడుతూ పెదశంకర్లపూడి గ్రామ సమీపంలో సార తయారీకి నిలువ ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో 5 లీటర్ల సారా సాధన చేసుకుని మహిళపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్న దొర, రాంబాబు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్‌కి చెందిన అయినవిల్లి ప్రసాద్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ కేసులో నిందితులకు ఏడాది జైలు శిక్ష విధించినట్లు రామచంద్రపురం ఎస్ఐ సురేష్ బాబు మంగళవారం తెలిపారు. అయినవిల్లి ప్రసాద్ పనిపై తణుకు వెళ్లగా, ఇంటిలో సుమారు 20 గ్రాముల బంగారం, రూ.30 వేలు నగదు చోరీ అయ్యింది. దీనిపై రామచంద్రపురం టౌన్ ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేశారు. డిఎస్‌పి టిఆర్‌కె.ప్రసాద్ పర్యవేక్షణలో, సిఐ వి.దుర్గారావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. రాజానగరం మండల పరిధిలోని రాధేయపాలెం గ్రామానికి చెందిన రెడ్డి సురేష్, నంద్యాల గోవింద రాజు ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగలించిన సొత్తును రికవరీ చేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో మెజిస్ట్రేట్ నాగేశ్వర్ నాయక్ నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు. రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు, కోర్టు కానిస్టేబుల్ వెంకట్రాజులను ఎస్‌పి ఎస్.శ్రీధర్ అభినందించారు.

కూలి అడిగిన కూలీలపై దాడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ఆదివారం పేటకు చెందిన దళిత కూలీలు నెలరోజులుగా లైటింగ్ పనులు చేస్తున్నారు. ఈ పనికి సంబంధించిన కూలిని యజమాన్ని ఇంతవరకూ ఇవ్వలేదు. కూలి కోసం యజమానిని అడిగితే తమపై దాడి చేసి, బెదిరించారని, కులం పేరుతోనే దూషించారని కూలీలు ద్రాక్షారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇవి.. మలక జగ్గారావు, సాదే రాము, మోర్త శ్రీను, సాదే సత్తిబాబులు కె.గంగవరం గ్రామానికి చెందిన వాసంశెట్టి నాగరాజు వద్ద లైటింగ్ పనులు చేస్తున్నారు. నెలరోజులు కూలి చెల్లించకపోవడంతో, కూలి అడగ్గా యజమాని నాగరాజు తమపై దాడిచేశాడని బాధితులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పనిలో గాయపడి కాలు విరిగిన జగ్గారావు వైద్యం కూడా చేయించకుండా వదిలేశారని అతనిపై చర్యలు తీసుకుని తమకు కూలి ఇప్పించాలని ద్రాక్షారామం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కూల్‌డ్రింక్ అనుకుని పొరపాటున పురుగులు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మతి చెందాడు. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన తోరాటి భాను శ్రీను (28) జెసిబి ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు ఈనెల 27న వాడపల్లి లంకలో జెసిబితో పనిచేస్తున్న సమయంలో తన వద్ద ఉన్న కూల్ డ్రింక్ అనుకుని పక్కనే ఉన్న పురుగుల మందు తాగాడు. దీంతో విషయం తెలుసుకున్న స్థానికులు యువకుడిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు. మంగళవారం అతని పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మతి చెందాడు. దీనిపై మతుడు తల్లి వీర వేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

బైకులు చోరీ చేస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - బిక్కవోలు

బైకులు చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆర్ఎస్ పేట బ్రిడ్జి వద్ద ఎస్ఐ బుజ్జిబాబు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పోలీసులను చూసి కాకినాడ జిల్లా కరప మండలం అరట్ల కట్ల గ్రామం ఇబిసి కాలనీకి చెందిన యేశెట్టి వెంకటరమణ బైక్‌పై పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారించగా చోరీలు చేస్తున్నట్టు గుర్తించారు. అతని నుంచి 9 బైకులు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీలో ఇద్దరు బాలురు కూడా ఉన్నట్లు గుర్తించామని ఎస్ఐ తెలిపారు.

పోలీసుల కోసం బిఒబి ప్రత్యేక పాలసీ

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫోర్స్ రూ.1.35 కోట్ల ఇన్సూరెన్స్ కవరేజీ ని బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రవేశపెట్టిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 'బరోడా కిసాన్ పఖ్వాడా' 6వ ఎడిషన్‌లో భాగంగా మంగళవారం కొవ్వూరు యువరాజ్ ఫంక్షన్ హాల్లో మెగా కిసాన్ మేళాను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బరోడా కిసాన్ పఖ్వాడా ద్వారా, బ్యాంక్ ఆఫ్ భరోడా రైతులతో నిమగ్నమై, బ్యాంక్ నిర్వహించే వివిధ వ్యవసాయ కార్యక్రమాలతో పాటు అందించే వ్యవసాయ ఉత్పత్తులు వివిధ పథకాలపై అవగాహన కల్పిస్తుందన్నారు. రెండు వారాల అగ్రి ఫెస్టివల్ సందర్భంగా హైదరాబాద్ జోన్‌లోని 10వేల మంది రైతులకు తమ సేవలను చేరవేయాలని బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కొవ్వూరులో మెగా కిసాన్ మేళాను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బరోడా కిసాన్ పఖ్వాడా ఈనెల 16 నుంచి 30వరకూ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క ఛీఫ్ జనరల్ మేనేజర్ దినేష్ పంత్, హైదరాబాద్ జోన్ జోనల్ హెడ్ రితేష్‌కుమార్ పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రూ.101.00 కోట్ల రుణాలను అందించారు. ఎపి పోలీస్ జీతాల ప్యాకేజీకి ఈనెల 23న బ్యాంక్ ఆఫ్ బరోడాతో కుదుర్చుకున్న బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ జనరల్ మేనేజర్ దినేష్ పంత్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోన్‌లో 413 శాఖలను కలిగి ఉందన్నారు. హైదరాబాద్ జోన్‌లో వ్యవసాయ రంగానికి అందించిన రుణాలు 30 సెప్టెంబర్ 2023 నాటికి సంవత్సరానికి 21 శాతం పెరిగాయన్నారు. 2022లో హైదరాబాద్ జోన్‌లో జరిగిన బరోడా కిసాన్ పఖ్వాడా సందర్భంగా, బ్యాంక్ ఆఫ్ బరోడా కిసాన్ మేళాలు, చౌపల్స్ వంటి 300కి పైగా ఈవెంట్‌లను నిర్వహించింది అదేవిధంగా సుమారు రూ.288 కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి వ్యవసాయ రుణం కోసం దరఖాస్తు చేసుకోవడానికి, వినియోగదారులు https://bit.ly/AGRILoans ను సందర్శించవచ్చు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ రితీష్‌కుమార్, ఎన్‌డిజిఎం ఎంవిఎస్.సుధాకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ చందన్ సాహో, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, కె.విజయ రాజు, మాజీ ఎంఎల్ఎ జొన్నకూటి బాబాజీరావు పాల్గొన్నారు. అనంతరం రైతులకు మంజూరు చేసిన ట్రాక్టర్లను మంత్రి అందించారు.

రైతులకు బిఒబి మంజూరు చేసిన వాహనాల తాళాలు అందిస్తున్న మంత్రి వనిత

విద్యార్థిని అభినందిస్తున్న డిఐ దిలీప్‌కుమార్

జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు సంజయ్ ఎంపిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అండర్-17 జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎస్‌కెవిటిఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి మైలిపిల్లి సంజయ్ అదీప్ ఎంపికయ్యాడని హెచ్‌ఎం ఎంవిఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈనెల 23 నుండి 25 వరకూ కర్నూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 180 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి నేషనల్‌కు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. అదీప్ తండ్రి మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈ పోటీలకు వెళ్లేందుకు అదీప్‌కు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని, ఆయన తండ్రి మోహనరావులను అర్బన్ డిఐ దిలీప్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి పరస జగన్నాథరావు, ఉపాధ్యాయులు వరహాగిరి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పూర్తికి ఆదేశం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయడంతో పాటు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిపిఒ, తాళ్లపూడి మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో దాతల సహకారంతో అమలు చేస్తున్న బంగారు కొండ, ఆడుదాం ఆంధ్ర, జగనన్న లేఔట్‌లో నిర్మాణ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రమణ, ఇఒపిఆర్‌డి వీరన్న, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు

ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్‌కు నిర్వహించిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని విసి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. మంగళవారం యూనివర్సిటీలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్‌కు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, అనుబంధ కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగాల ప్రోగ్రామ్ ఆఫీసర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ ద్వారా సమాజానికి అందించే సేవలు మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇటీవల కాలంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను వివరించారు. తమకు సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న విసి పద్మరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడారు. సమాజంలో జాతీయత, సేవా దక్పథాలను పెంపొందించడానికి ఎన్ఎస్-ఎస్ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించడంలో ఎన్ఎస్ఎస్ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు శ్రవణ్, అసిస్టెంట్ ఎఒ విజయ్ సాయితేజ, ఎన్ఎస్ఎస్ ఫండ్స్‌ను పారదర్శకంగా ఎలా ఉపయోగించాలనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వై.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విసి పద్మరాజు

పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

66 మందికి పట్టాల పంపిణీ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని గంగంపాలెంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా 66 మంది నిరుపేద లబ్ధిదారులకు మంగళవారం జగంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా పోడు భూములకు పట్టాలను పంపిణీ చేశారు. తొలిత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఠాకుర్‌పాలెంలో నూతనంగా నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గంగంపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగంపాలెంలో 40 ఏళ్ల పైబడి పోడు భూములను సాగుచేస్తున్న వారికి జగన్ ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. గంగపాలెంలో రూ.16కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఆయన్ని మరోమారు గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సచివాలయాల మండ కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, దొడ్డి నాగేశ్వరరావు, సీతా దుర్గబాబు, మడికి మైనర్ బాబు, కె.సురారెడ్డి, కె.శివరామకృష్ణ, తహశీల్దార్ ఎ.శ్రీనివాస్, ఎంపిడిఒ కె.పద్మజ్యోతి, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎవి.గోవింద్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్‌పై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్‌పై గెస్ట్ లెక్చర్‌ను ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ వస్తువుల తయారవడమే కాకుండా వాటిని విక్రయించడంలో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగపడతాయన్నారు. వాటి యొక్క ఉపయోగాలను వివరించారు. అతిథి ఉపన్యాసం కోసం ముఖ్యఅతిథిగా హాజరైన నండూరి శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ ఆవశ్యకతను, డిజిటల్ మార్కెటింగ్ లాభాలు, లోపాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కెఎస్.రత్నకుమార్, డాక్టర్ బి.అనురాధసూర్యకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్థికశాఖాధిపతి డివికెఎస్.లక్ష్మి, అధ్యాపకులు బి.చంటమ్మ, సివి..రామలక్ష్మిలను ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి అభినందించారు.

వికలాంగ బాలల మధ్య పుట్టిన రోజును నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ దంపతులు

వికలాంగులకు చేయూత అభినందనీయం

ప్రజాశక్తి - చాగల్లు

వికలాంగులు, వృద్ధులకు చేయూత ఇవ్వడం అభినందనీయమని టిడిపి నాయకులు కరుటూరి సతీష్ అన్నారు. మంగళవారం మదర్‌థెరిసా సేవా సమితి అధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాపీ మేస్త్రి వి.దుర్గాప్రసాద్, రాజకుమారి దంపతుల కుమార్తె జయశ్రీలక్ష్మి మొదటి పుట్టినరోజును భవిత కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది వికలాంగ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు. 10 మంది వృద్ధులకు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ దంపతులను అభినందించారు. వారి సేవలను మాజీ విద్యాశాఖ అధికారి కోడి నాగేశ్వరరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరుటూరి సతీష్, ఎం.రాము, కె.చంటియ్య, భవిత కేంద్రం నిర్వాహకులు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

యానాం వార్తలు

మహిళలకు గ్యాస్ స్టౌవ్‌లను ఇస్తున్న ఎంఎల్ఎ అశోక్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మంగళవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. యానాం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆర్ఎఒ మునిస్వామి ఆధ్వర్యంలో జరుగుతోంది. స్థానిక కనకాల పేట, బీమ్ నగర్, న్యూ బస్టాండ్ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మరో మూడు రోజులపాటు యాత్ర కొనసాగుతుందని మునిస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు గ్యాస్ స్టవ్‌లను ఎంఎల్ఎ అశోక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగం, ఎస్ఐ కట్టా సుబ్బరాజు, యానాం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు, కొంకే రవికుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

జ్యోతిరావు పూలే వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వాములు సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, ఎస్ఐ వీరభద్రస్వామి, కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, కెఎల్‌వి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ కార్యాలయంలో లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారి అనుబంధ సంస్థ రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండో విడతగా మంగళవారం 256 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన్నట్లు లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ అధ్యక్షులు పులవర్తి శ్రీను తెలిపారు. దానిలో 20 మందిని శాస్త్ర చికిత్స కొరకు జగ్గంపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సహకారంతో త్వరలో 94 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



కరపత్రాలను పంచుతున్న మంత్రి తానేటి వనిత

అరికరేవులలో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

మండలంలోని అరికరేవుల గ్రామంలో మంగళవారం హోం మంత్రి తానేటి వనిత గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి సిఎం జగన్ శ్రీకారంచుట్టారని ఆమె అన్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రామలింగేశ్వరస్వామికి సత్కారం

ప్రజాశక్తి- కడియం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన ప్రముఖ కవి 'కళైమామ' 'తెలుగు రత్న' రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పూళ్ల రామలింగేశ్వరస్వామిని మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ 'మార్యాపురం పలక' 'గురువు గారి కుర్చీ' 'పిచ్చుక' కవితలతో సభికులను ఉర్రూతలూగించారు. వీరు రచించిన నాలుగు కవితా సంపుటి పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడారు. స్వామి బయాలజీ టీచర్ అయినప్పటికీ తెలుగు పట్ల ఎనలేని మక్కువన్నారు. ఈతరం విద్యార్థులకు వీరి కవితలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.రఫీ, స్వర్ణవేణి, తమ్మి రాజు, పద్మ, ప్రసాద్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి- కడియం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుకు కడియం వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని భీమవరంలోని ఆయన స్వగృహంలో చైర్మన్‌ను వారు కలిసి పూలబొకేలు, మొక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల అధ్యక్షులు వై.స్టాలిన్, వ్యవసాయ మండలి చైర్మన్ యాలి గోపాలం, సర్కార్ భాషా, పున్నమి రాజు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మోషేన్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న గిరజాలబాబు తదితరులు

పాస్‌పోర్టు పోయినది

తూ॥గో॥జిల్లా, డో.నెం. 2-71/1, దారవరం, చాగల్లు మండలం, కర్రి సీత, భర్త: నాగేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు నెం. ఎన్3912787 ది. 16-11-2023న నా స్వగ్రామము అయిన దారవరం జిరాక్స్ సెంటర్‌కి వెళ్ళుచుండగా దారి మార్గములో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

కర్రి సీత, భర్త: నాగేశ్వరరావు
సెల్: 8374484752

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా
M.V.O.P. No. 46/2022

Between:
1. శ్రీమతి సంకు కాశీఅన్నపూర్ణ -పిటీషనరు
మరియు
1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా
(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)
-రెస్పాండెంట్లు

టు:
1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:
1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్మలూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్మలూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్మలూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్మలూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 సెల్: 9949924048

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా
M.V.O.P. No. 47/2022

Between:
1. శ్రీమతి సిద్దన సారాపారాణి -పిటీషనరు
మరియు
1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా
(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)
-రెస్పాండెంట్లు

టు:
1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:
1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్మలూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్మలూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్మలూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్మలూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 సెల్: 9949924048

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా
M.V.O.P. No. 48/2022

Between:
1. శ్రీమతి తోట లక్ష్మీప్రసన్న -పిటీషనరు
మరియు
1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా
(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)
-రెస్పాండెంట్లు

టు:
1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:
1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్మలూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్మలూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్మలూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్మలూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 సెల్: 9949924048